
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 147 | మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-




## నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు

# పోరాడిన వ్యక్తి పరిటాల రవి



### మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే

### పాదయాత్రలో నాతో నడిచిన వారిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా

### ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణ సభలో మంత్రి లోకేష్

(అంకుశం, రాప్తాడు, సెప్టెంబర్ 22):
నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల రవి అని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు కూడలిలో మంగళవారం ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత పరిటాల రవీంద్ర విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... అన్న ఎన్టీఆర్ గారు - మిగతా2లో







## డ్రగ్స్ రహిత భారతావనికి

# సహకరించాలి



### సీఎస్‌ల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

(అంకుశం, అమరావతి, సెప్టెంబరు 22):
మాదకద్రవ్య రహిత భారతావని నిర్మాణానికి యువతను మాదక ద్రవ్యాల బారి నుండి కాపాడేందుకు కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా మిషన్ మోడ్ తో పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో ఈనెల 22,23 తోదీల్లో రెండు రోజుల పాటు జరిగే 3వ జాతీయ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్సు అధిపతుల సదస్సును మంగళవారం ఆయన ప్రారంభించారు.ఏకీకత - మిగతా2లో

# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు

### రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం

### పట్టణ స్థానిక సంస్థల్లో పనుల ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు



(అంకుశం, కుప్పం, సెప్టెంబర్ 22):
పట్టణాలే అభివద్ధి కేంద్రాలుగా మారుతున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీన్ని దష్టిలో పెట్టుకుని ప్రజా ప్రతినిధులు.. అధికారులు ఆ దిశగా కషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మార్చేలా రూ.11,359 కోట్ల విలువైన అభివద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇంత భారీ ఎత్తున అభివద్ధి పనులు చేపట్టి రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించామన్నారు. రెండేళ్లుగా సంక్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాలు ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లుగా మారేలా చర్యలు తీసుకోవాలని - మిగతా2లో



## రేపు, ఎల్లుండి కోస్తాంధ్రలో అతిభారీ వర్షాలు

### సమీక్షించిన హోం మంత్రి అనిత



(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 22):
పశ్చిమమధ్య, ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్షించారు. వాయుగుండం పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న హోంమంత్రి అనిత. బుధవారం రాత్రి, గురువారం తెల్లవారుజాము సమయంలో విశాఖపట్నం--గోపాల్‌పూర్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని తెలిపిన విపత్తుల సంస్థ ఎండీ ప్రఖర్ జైన్. ప్రస్తుతానికి గోపాల్‌పూర్ (ఒడిశా)కు 180 కిమీ, కళింగపట్నంకు 180 కిమీ, విశాఖపట్నంకు 270 కిమీ దూరంలో కేంద్రీకతమైందని తెలిపిన ప్రఖర్ జైన్. బుధ, గురువారం కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షసూచన. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదు, బోట్లు, వలలు జాగ్రత్త పరుచుకోవాలి. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ టోల్ ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101 లను సంప్రదించాలి.

## డిసెంబర్‌లోగా నంది అవార్డుల ప్రదానం

### కళాకారులు, సాంకేతిక నిపుణుల ప్రతిభకు అవార్డులు

### తెలుగు సినీ, టీవీ రంగానికి నంది అవార్డుల పునరుద్ధరణ

### సినీ, టెలివిజన్ రంగానికి గౌరవం.. నంది అవార్డుల ప్రకటన

### ఎఫ్‌డీసీ చైర్మన్ పి. భరత్ భూషణ్ వెల్లడి



(అంకుశం, విజయవాడ, సెప్టెంబర్ 22):
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పి. భరత్ భూషణ్, ఎండీ కె. విశ్వనాథన్ లు నంది అవార్డులకు సంబంధించిన అంశాలపై సంయుక్తంగా పాత్రికేయుల సమావేశాన్ని శనివారం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మొదటి అంతస్తులోని - మిగతా2లో

అంకుశం
సాయంకాలం దినపత్రిక
మంగళవారం 22 సెప్టెంబర్ 2026

# బీసీలకు న్యాయం చేసింది, చేయబోయేది కూడా టీడీపీనే

## వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:22:** బీసీలకు గతంలో న్యాయం చేసింది రేపు న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.అనంతపురం నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర్లకు అత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇటీవల ఎమ్మెల్సీగా నియమితులైన రమాదేవి ని ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపులో వడ్డెర్ల పాత్ర కూడా ఎంతో ఉందన్నారు.ఆ రోజు అనంతపురంకి కొత్తగా వచ్చిన తనను ఆదరించిన వారిలో వడ్డెర్లు కూడా ఉన్నారన్నారు.వడ్డెర సమాజానికి మన రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో గొప్ప పాత్ర ఉందని రోడ్లు,భవనాలు, చెరువులు, కాలువలు,రాయి పనులు,నిర్మాణ రంగం ఇలా ఎన్నో రంగాల్లో వడ్డెర సోదరులు తమ శ్రమతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం వడ్డెర్ల సంప్రదాయ వృత్తిని గుర్తించి, వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.క్వారీ రంగంలో వడ్డెర్లకు తీసుకొచ్చిన 33 శాతం ప్రత్యేక కేటాయింపు ద్వారా వారి సంప్రదాయ వృత్తికి ఒక కొత్త ఆర్థిక బలం కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు.అదేవిధంగా ఆదరణ-3 ద్వారా ఆధునిక పనిముట్లు, యంత్రాలు అందించడం,బీసీ యువతను స్వయం ఉపాధి,ఎంఎస్ఎంఈ రంగాల వైపు తీసుకెళ్లే చర్యలు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.వడ్డెర్ల పిల్లలు ఉన్నత విద్య చదవాలని.ఇంజనీర్లు,డాక్టర్లు,ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు కావాలన్నారు.వడ్డెర సమాజం కూడా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మరింత బలపడాలన్నారు. అందుకే ఎన్నికలలో వడ్డెర కులానికి ఇచ్చిన మాట ప్రకారం వడ్డెర ఆడబిడ్డకు ఎమ్మెల్సీ పదవి కేటాయించారన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పిస్తోందని ఇది బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కి,మంత్రి నారా లోకేష్ కి, టీడీపీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# రుచి కోసం తినే ఫుడ్ డేంజర్.







పూర్వపు ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో మంచిది.

అందర్నీ ఆకర్షించిన ఫుడ్ స్టాల్... మునగ ఆకు బొకేలతో అతిథులకు స్వాగతం ఎ

గోరంట్లలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసోత్సవం

హాజరైన... సిడిపిఓ శాంతలక్ష్మి , డిప్యూటీ డివైఓ జాన్ రెడ్డప్ప, ఎంఈఓ గోపాల్, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, ప్రిన్సిపాల్ భక్తవత్సలం.

**గోరంట్ల,** గోరంట్ల పట్టణంలోని ఐకెపి భవనంలో 9వ జాతీయ పోషణ మాసో త్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమతుల్య ఆహారం, పోషకాహారం, చిరుధాన్యాల వినియోగం, ఆరోగ్యక ౕరమైన ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సోమందేపల్లి ప్రాజెక్టు సీడీపీఓ శ్రీమతి డాక్టర్ శాంత లక్ష్మి, గోరంట్ల మండల డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ , ఎంఈఓ-1 శ్రీ జాన్ రెడ్డప్ప, ఎంఈఓ-2 శ్రీ గోపాల్, ఏపీఎం శ్రీ బాబ్జి, ఎస్వీపీ ఎం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భక్తవత్సలం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పిల్లలు, యువత ఎక్కువగా జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్, అధికంగా ఉప్పు, చక్కెర మరియు కొవ్వు పదార్థాలు కలిగిన ఆహారాల వైపు ఆకర్షితులవు తున్నారని తెలిపారు. ఇటువంటి ఆహారాన్ని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవడంతో పాటు భవిష్యత్తులో వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని వివరించారు. అందువల్ల పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మరియు కుటుంబ సభ్యులు పోషక విలువలు కలిగిన సహజ ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. పప్పులు, కాయధాన్యాలు, శనగలు, పెసలు, మినుములు, సోయా, పాలు, పెరుగు, గుడ్లు వంటి ఆహార పదార్థాలు శరీర నిర్మాణానికి, కండరాల అభివృద్ధికి మరియు పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు ప్రతిరోజూ వైవిధ్యమైన పోషకాహారం అందించాలని సూచించారు.

ఎంఈఓ-1 శ్రీ జాన్ రెడ్డప్ప మాట్లాడుతూ, మన పూర్వీకులు అనుసరించిన సాంప్రదాయ ఆహార విధానంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. పూర్వకాలంలో అందుబాటులో ఉన్న స్థానిక ధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకునేవారని, అలాంటి సంప్రదాయ వంటకాలను తిరిగి మన ఆహారంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా లభించే సహజ ఆహార పదార్థాలను ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గోరంట్ల మండల డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ, చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, సామలు, అరికెలు వంటి చిరుధాన్యాలు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలని తెలిపారు. వీటిలో పీచు పదార్థాలు, ఖనిజాలు మరియు ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, కుటుంబ ఆహారంలో చిరుధాన్యాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ ధాన్యాల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్వీపీ ఎం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ, మన ఆహారంలో అధికంగా ఉపయోగిస్తున్న నాలుగు తెల్లటి పదార్థాలైన తెల్ల బియ్యం, చక్కెర, ఉప్పు, మైదా వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని సూచించారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని తెలిపారు. సహజమైన, తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని చెప్పారు. ఎంఈఓ-2 శ్రీ గోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే అధిక బరువు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు కనిపిస్తున్నాయని తెలిపారు. వీటికి అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్, అధిక చక్కెర మరియు



శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాలు ఉండవచ్చని వివరించారు. అందువల్ల చిన్న వయసు నుంచే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం గురించి అవగాహన కల్పించాలని, ఏ ఆహారం తీసుకోవాలి, ఎంత పరిమాణంలో తీసుకోవాలి అనే విషయాలను తల్లిదండ్రులు పిల్లలకు తెలియజేయాలని సూచించారు. ఆహారాన్ని రుచికోసం మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవగాహనతో తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పోషకాహారానికి సంబంధించిన వివిధ ఆహార పదార్థాలు, ప్రాచీన వంటలు ,చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు తదితరాలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం ద్వారా "ఆరోగ్యకరమైన కుటుంబం -- పోషకాహారంతో కూడిన సమాజం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జణూా అంగన్వాడి కార్యకర్తల కు తెలియజేశారు. ప్రతి కుటుంబం సమతుల్య ఆహారాన్ని అలవాటు చేసుకుని, జంక్ ఫుడ్ మరియు అధిక చక్కెర, ఉప్పు, మైదా వంటి పదార్థాల వినియోగాన్ని తగ్గించి, స్థానికంగా లభించే పోషక విలువలున్న ఆహార పదార్థాలు మరియు చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు.

కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరాణి ,శంకరమ్మ ,మంజుల అంగన్వాడీ కార్యకర్తలు, సోమందేపల్లి ప్రాజెక్ట్ యూనియన్ లీడర్ శ్రీదేవి,

మహిళలు, పాల్గొన్నారు.

## న్యూయార్క్‌లో ఐరాస సమావేశానికి ఇరాన్ అధ్యక్షుడు...

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ న్యూయార్క్‌లో అడుగుపెట్టారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనపై, ఆతిథ్య దేశమైన అమెరికా కఠినమైన ప్రయాణ ఆంక్షలు విధించింది. ఆయన తన ప్రతినిధి బృందంతో కలిసి, తాము బస చేసిన మాన్‌హాటన్‌లోని మిలీనియం హిల్టన్ హోటల్ నుండి ఐరాస ప్రధాన కార్యాలయానికి మాత్రమే ప్రయాణించాలని స్పష్టం చేసింది.

వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం, పెజెష్కియాన్ బృందం ప్రత్యేక అనుమతి లేకుండా న్యూయార్క్‌లోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వీల్లేదు. ఇరాన్ దౌత్యవేత్తలపై ఇటువంటి ఆంక్షలు 2024 నుండి అమలులో ఉండగా, గతంలో ట్రంప్ హయాంలో వాటిని మరింత కఠినతరం చేశారు. దాదాపు ఏడు నెలలుగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, 1947 ఐరాస ఒప్పందం ప్రకారం సభ్య దేశాల ప్రతినిధులను అనుమతించాల్సిన బాధ్యత అమెరికాపై ఉంది. ఈ వారం జరగనున్న ఐరాస సమావేశంలో పెజెష్కియాన్ ప్రసంగించనున్నారు. తమ దేశంపై దాడులు జరిగాయని, తమ చర్యలు కేవలం ఆత్మరక్షణ కోసమేనని ఆయన వాదించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో భాగంగా అమెరికా, యూరప్ థింక్ ట్యాంక్ విశ్లేషకులతో సమావేశమయ్యేందుకు కూడా ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

మరోవైపు, డొనాల్డ్ ట్రంప్ కూడా పెజెష్కియాన్‌తో భేటీకి సిద్ధంగా ఉన్నట్లు సూచనప్రాయంగా తెలిపినప్పటికీ, అధికారికంగా ఎలాంటి చర్చల ప్రణాళిక సిద్ధం కాలేదు. ఇరు దేశాల మధ్య అర్థవంతమైన చర్చలు జరగాలంటే అవి న్యూయార్క్ వెలుపల జరగడమే శ్రేయస్కరమని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ అభిప్రాయపడ్డారు. అణు కార్యక్రమం, హర్మూజ్ జలసంధి వివాదాల నేపథ్యంలో, తమ వాదనను ప్రపంచానికి వినిపించడానికి ఈ పర్యటన ఇరాన్‌కు ఒక అరుదైన అవకాశంగా మారింది.

## డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు. తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

డీఎస్సీపై వైసీపీ 300 కేసులు

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు. అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

**టీడీపీకి సేవే లక్ష్యం**

టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు. కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల రవి

-మొదటిపేజీ తరువాయి

ఏ ముహూర్తంలో పార్టీని స్థాపించారో తెలియదు. నాకు అక్కతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్లు లేరు, కానీ కోటి మంది కుటుంబ సభ్యులను ఇచ్చారు. మీ పౌరుషమే వేరు. అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారు. రాజకీయాల్లో, సినిమాల్లో స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్టైలే వేరు. ఆనాడు యువగళంలో దారిపొడవునా ప్రజలు నాకు నీరాజనాలు పలికారు. పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఆనాటి సంబరం మళ్లీ ఈనాడు చూస్తున్నా. మనందరం అన్న ఎన్టీఆర్ గారి వారసులం. ఈ రోజు మనం ఎక్కడికి వెళ్లినా గర్వంగా చెప్పుకోవచ్చు.. నా పార్టీ తెలుగుదేశం, నా పార్టీ, నా అజెండా అన్న ఎన్టీఆర్ అని. చంద్రబాబు గారు మొదటిసారి ముఖ్యమంత్రి అయినా అభివద్ధి, సంక్షేమం చేశారు. పరిటాల రవి గారు కూడా ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పనులు చేశారు. మన పార్టీ అధికారంలోకి రాకముందు రాయలసీమలో మహిళలు బయట తిరగాలంటే బయపడే పరిస్థితి. దానికి ఫుల్ స్టాప్ పెట్టిన నాయకుడు మన పరిటాల రవీంద్ర. గొడ్డలితో బతికినవాళ్లు గొడ్డలితోనే పోతారు. పాఠాలు చెప్పే టీచర్లపై ఎలా దాడి చేశారో చూశాం. అయ్యా జగన్.. ఎందుకు మా ఉపాధ్యాయులంటే నీకు అంత కక్ష. డీఎస్సీపై చర్చకు సిద్ధమని నేను ఎన్నోసార్లు చెప్పా. నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా? జగన్ రెడ్డి మాదిరిగా ఇతర దేశాలు, రాష్ట్రాలకు వెళ్లాలంటే మాకు కోర్టు అనుమతి అవసరం లేదు. నీతి, నిజాయతీతో బతికినవాళ్లం. జగన్ రెడ్డి పెట్టిన కేసులు దొంగ కేసులని ఏకంగా సుప్రీంకోర్టే తేల్చిసిన పరిస్థితి. జగన్ రెడ్డి జాగ్రత్తగా ఉండు.. మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే. ఎవరినీ వదిలిపెట్టేది లేదు. ఆనాడు పాదయాత్రలో నాతో నడిచిన వారు, ఆనాడు ఎన్ని ఇబ్బందులు పెట్టినా మీరు నన్ను నడిపించారు. నా జీవితాంతం మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, మంత్రి ఎస్.సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్, మడకశిర ఎమ్మెల్యే, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్ రాజు, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, దగ్గుపాటి వెంకట ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, హిందూపురం పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు

-మొదటిపేజీ తరువాయి

సీఎం సూచించారు. పట్టణాల్లో లివబిలిటీ మెరుగుపడటంతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అభివద్ధి చేయాలని చెప్పారు. పట్టణాల్లో వీకెండ్ ఎకానమీ విపరీతంగా పెరుగుతుందని సీఎం వివరించారు. ప్రజలు తమకు వచ్చే ఆదాయంలో 61 శాతం డబ్బును వారాంతాల్లో ఖర్చు పెడుతున్నారని... అలాగే రవాణా నిమిత్తం 71 శాతం ఖర్చు పెడుతున్నారని వెల్లడించారు. దీనిపై అధికారులు.. ప్రజా ప్రతినిధులు మరింత అధ్యయనం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా వారాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గహవసతి, రవాణా వంటి అవసరాలపై పట్టణ ప్రజలు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న నేపథ్యంలో టిడ్కో ఇళ్లతో పాటు స్త్రీశక్తి వంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్--అర్బన్ డెవలప్మెంట్ విభాగం... అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.7,469 కోట్లతో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.3,890 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.4,656 కోట్లతో రహదారులు, రూ.88 కోట్లతో సెంట్రల్ మీడియన్లు, రూ.247 కోట్లతో వీధి దీపాలు, రూ.509 కోట్లతో పార్కుల అభివద్ధి చేపట్టనున్నారు. మొత్తం సుమారు 2,165 కిలోమీటర్ల రహదారులు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజీ పనులు చేపట్టనున్నారు. 2047 నాటికి ప్రతి మున్సిపాలిటీని స్వర్ణ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## డ్రగ్స్ రహిత భారతావనికి సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

సంకల్పం,ఉమ్మడి బాధ్యత అనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈరెండు రోజుల సదస్సు నిర్వహిస్తుండగా వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,డిజిపిలు వర్చువల్ గా ఈసదస్సులో పాల్గొన్నారు.కేంద్ర మంత్రి అమితా ఈసదస్సు ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తూ దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు యువతను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం'మిషన్ మోడ్' లో పనిచేస్తోందని అందుకు అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా తగిన కషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే 'విజన్ డాక్యుమెంట్ ఆన్ నార్కోటిక్స్ కంట్రోల్ (2026--29)' నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. సమావేశానికి అమరావతి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్,హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ వర్చువల్ గా పాల్గొన్నారు.

## డిసెంబర్‌లోగా నంది అవార్డుల ప్రదానం

-మొదటిపేజీ తరువాయి



ఏపీఎస్ఆర్టీసీ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పి. భరత్ భూషణ్ మాట్లాడుతూ...

గతంలో ప్రకటించిన 2012 నుంచి 2016 వరకు నంది ఫిల్మ్ మరియు టీవీ అవార్డులను అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు నందమూరి బాలకష్ణ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర సాంస్కతిక వైభవాన్ని నిలబెట్టేందుకు చర్యలు చేపడుతోందన్నారు. అదే విధంగా 2017 నుంచి 2024 వరకు సంవత్సరానికి 4 అవార్డుల చొప్పున (2 ప్రొడక్షన్, 2 స్పెషల్ జ్యూరీ) ఫిల్మ్ అండ్ టీవీ అవార్డులను అందించేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. 2025 సంవత్సరానికి నంది ఫిల్మ్ మరియు టీవీ అవార్డులను కూడా అందించనున్నట్లు నిర్ణయించారన్నారు. నంది ఫిల్మ్ మరియు జాతీయ చలనచిత్ర (నేషనల్ ఫిల్మ్) అవార్డులను అమరావతి లేదా విజయవాడ వేదికగా అందించాలని నిర్ణయించారన్నారు. నంది టీవీ అవార్డులను తిరుపతి వేదికగా అందించాలని నిర్ణయించారన్నారు. ఈ అవార్డులన్నింటినీ డిసెంబర్ 2026 లోగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నంది ఫిల్మ్ అవార్డు గ్రహీతలకు బంగారు, వెండి, కాంస్య, తామ్ర నందులు, ప్రశంసాపత్రంతో పాటు నగదు పారితోషికం అందించబడుతుందన్నారు. వివిధ కేటగిరీలలో 8 గోల్డ్ మెడల్స్ కూడా అందించనున్నారన్నారు.

పారితోషికం వివరాలు:

ఎన్.టి.ఆర్. నేషనల్ ఫిల్మ్ అవార్డు -- రూ.5 లక్షలు

బి.ఎన్. రెడ్డి నేషనల్ ఫిల్మ్ అవార్డు -- రూ.2 లక్షలు

నాగిరెడ్డి--చక్రపాణి నేషనల్ ఫిల్మ్ అవార్డు -- రూ.2 లక్షలు

రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు -- రూ.2 లక్షలు

అవార్డు గ్రహీతలకు జ్ఞాపికతో పాటు సన్మాన పత్రం, నగదు పారితోషికం అందించబడుతుందన్నారు.

# కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**రైతులను ఆదుకునేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి**

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్**



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 22 :** రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. జగదీష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉరవకొండలో ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో రైతులను ఆదుకోవాలని కోరుతూ చేపట్టిన దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు.వర్షాభావ పరిస్థితులపై శాస్త్రవేత్తలు ముందస్తు హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. అనంతపురం జిల్లాలో 50 శాతం కూడా సాగు జరగలేదని, సాగు చేసిన పంటలు సైతం ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. గతంలో కరువు సమయంలో మండల కేంద్రాల్లో గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేసి పశువులను ఆదుకోవడంతోపాటు ప్రత్యామ్నాయ విత్తనాలు అందించేవారని, ప్రస్తుతం అలాంటి చర్యలు కనిపించడం లేదన్నారు. హంద్రీ--నీవా కాలువ ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ పిల్ల కాలువలు లేకపోవడంతో రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం కలగడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చి వాటిని సమగ్ర అభివృద్ధికి వినియోగించకుండా అమరావతి రాజధాని నిర్మాణానికే అధికంగా ఖర్చు చేస్తోందని, రాజధాని నిర్మాణంలో అవినీతి జరుగుతోందని డి. జగదీష్ ఆరోపించారు. రాయలసీమ ప్రాంతాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతపురం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతుల రుణాలు మాఫీ చేయాలని, పంట నష్టపరిహారం, పంటల బీమా పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేసి పశువులను, వ్యవసాయ కూలీలను ఉపాధి పనులు పెంచి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ దీక్షకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు అధ్యక్షత వహించగా వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీపీ వెలుగొండ నరసింహులు,అశోక్ కుమార్,మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి,సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేశవరెడ్డి, ఆ పార్టీ నాయకులు సుల్తాన్ బసవరాజు, మల్లేష్, ప్రసాద్, హనుమంతు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా సీన, నాయకులు సుధాకర్,హెచ్ ఖాన్,రమేష్ వైఎస్సార్‌సీపీ నాయకులు ఈడిగ ప్రసాద్,కొడికి గోవిందు,వన్నూరు సాహెబ్, మాజీ సర్పంచ్ జగదీష్, వైయస్ఆర్సీపీ బీసీ సెల్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు డిష్ సురేష్, సీపీఐ మహిళా సంఘం నాయకులు నూర్జహాన్, సంజమ్మ, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ యాన్యుటి మోడల్ పథకం ద్వారా 50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 22** అనంతపురం నగరంలో హైబ్రిడ్ యానిటీ మోడల్ పథకం కింద 50 కోట్లతో అభివృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ ప్రారంభించారువాస్తవాలు మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్ కు రోషం పొడుచుకొస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (నావీ) పథకం ద్వారా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో 50కోట్ల అభివృద్ధి పనులకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నావీ మోడల్‌లో తొలిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.11,359 కోట్ల పనులను వర్చువల్ ప్రారంభించారు. 26 జిల్లాల్లో 106 నియోజకవర్గాల్లోని.. 123 మున్సిపాలిటీల్లో పనులు ఒకేసారి ప్రారంభించారు. ఇందులో భాగంగా అనంతపురం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, ఇతర అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 1300కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతపురం నగరంలో ఓల్డ్ టౌన్ సహా అన్ని ప్రాంతాలకు ప్రతి రోజు తాగునీరు అందించడంతో పాటు మురుగునీరు శుద్ధి చేసే విధంగా భారీ శుద్ధి కేంద్రాన్ని రూ.107.71 కోట్లతో ప్రారంభించామన్నారు. ఇప్పుడు తాజాగా విడుదల చేసిన 50కోట్ల రూపాయాలతో రోడ్లు, పార్కులు, డివైడర్లు, వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వచ్చే నెలలో 160కోట్ల రూపాయలతో డ్రైనేజీల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. గత ఐదేళ్లలో ఒక్క రోజు కూడా ఇలాంటి పనులు చేయలేదన్నారు. పైగా గతంలో నగరపాలక సంస్థకు వచ్చే డబ్బును కూడా దారి మళ్లించారన్నారు. మళ్లీ ఆ నిధులు కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలా ప్రతి ఏటా వంద కోట్ల రూపాయలు నగరపాలక సంస్థ నుంచి పోయేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక.. స్థానిక సంస్థల నుంచే వచ్చే ఆదాయాన్ని అక్కడే వినియోగిం చుకునేలా జీఓ ఇచ్చారన్నారు. 62డివిజన్లలోనూ ప్రస్తుతం మేము చేసిన అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయన్నారు. అయితే ఇలాంటి వాస్తవాలు చెబితే మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్ కు రోషం పొడుచుకొస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు రాజారావు, తొండపునాటి రమేష్, చేపలహరి, సాకే లక్ష్మీ నరసింహ, పొట్లూరి కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, ఇస్మాయిల్, నెట్టెం బాలకృష్ణ, కాయగూరల శ్రీధర్, మోహన్ కుమార్, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేష్, కొండన్న, దాసరి చంద్రకళ, ప్రశాంతి, గీతాంజలి,

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవకులు సేవలు అద్భుతం

**టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి**



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 22** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవకులు అద్భుతమైన సేవలు అందించారని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కొనియాడారు. తిరుమలలోని సేవా సదన్-2 లోని సత్సంగం హాలులో శ్రీవారి సేవ గ్రూప్ సూపర్వైజర్లతో మంగళవారం ఉదయం ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకుల సేవల పట్ల భక్తులందరూ ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. గరుడసేవ సందర్భంగా మాడ వీధుల్లోని భక్తులకు అన్న పానీయాలు, తాగునీటి పంపిణీలో శ్రీవారి సేవకులు చేసిన కృషి అభినందనీయమన్నారు. శ్రీవారి సేవకుల సేవలను పర్యవేక్షించిన గ్రూప్ సూపర్వైజర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో రాబోయే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో కూడా తమ అత్యుత్తమ నిస్వార్ధ సేవలు అందించాలని కోరారు. సీవీఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి చిన్ని అసౌకర్యం కూడా కలగకుండా సేవలు అందించిన శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీవారి సేవ గ్రూప్ సూపర్వైజర్లు వివిధ ప్రాంతాల్లో తాము సేవా విధులు నిర్వహిస్తున్న సమయంలో తమ టవవఒఎఝఎఎ ను అందించారు. ఈ సమావేశంలో టీటీడీ సీపీఆర్వో, శ్రీవారి సేవా విభాగం అధిపతి డాక్టర్ టి.రవి, పీఆర్వో (ఎఫ్ఏసి) కుమారి పి.నీలిమ, శ్రీవారి సేవా విభాగం సిబ్బంది, దాదాపు 150 మంది గ్రూప్ సూపర్వైజర్లు(వీరిలో తొలిసారి సింగపూర్, ఆఫ్రికా దేశాలకు చెందిన చీ=× లు), తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**శ్రీ సత్యసాయి జిల్లాలో సెప్టెంబర్ 26న ప్రత్యేక కార్యక్రమం**

**వైదేహి, స్విమ్స్, బసవతారకం ఆసుపత్రుల నిపుణులచే వైద్య పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి సెప్టెంబర్,22:** సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు గౌరవనీయ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక సహకారంతో పుట్టపర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ వైద్య శిబిరం 2026, సెప్టెంబర్ 26న పుట్టపర్తిలోని 'సాయి ఆరామం ఫంక్షన్ హాల్' నందు ఉదయం నుండి ప్రారంభమవుతుంది. ఈ మెగా వైద్య శిబిరంలో దేశంలోనే ప్రముఖ వైద్య సంస్థలైన వైదేహి హాస్పిటల్ (బెంగళూరు), స్విమ్స్ - ూఎ×మీ (తిరుపతి), మరియు బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ కు చెందిన పలువురు ప్రముఖ స్పెషలిస్ట్ మరియు సూపర్ స్పెషలిస్ట్ వైద్య నిపుణులు పాల్గొని జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన సలహాలు మరియు సూచనలు అందించనున్నారు. జర్నలిస్టుల ఆరోగ్య స్థితిని సమగ్రంగా పరిశీలించడానికి ఈ క్రింది ముఖ్యమైన పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి. ఇతర వివిధ స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ వైద్య తనిఖీలు క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత,ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈ శిబిరంలో క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించే (ఝఖతీశ్రీఎ ణవ్‌వష్‌ఆశీఅ డ ూఎతీవవఅఱఅస్త్ర) ఉచిత ప్రత్యేక పరీక్షలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. బసవతారకం మరియు ఇతర ఆసుపత్రుల నిపుణులు అందించే ఈ స్క్రీనింగ్ ద్వారా అవసరమైన వారికి తదుపరి వైద్య చికిత్సలపై స్పష్టమైన మార్గదర్శకత్వం చేస్తారు.

**జర్నలిస్టులందరికీ ఆహ్వానం:**

వృత్తిగత ఒత్తిడిలో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా జర్నలిస్టులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

## ఒకేషనల్ విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు




**అంకుశం న్యూస్ విడపనకల్ సెప్టెంబర్ 22 :** ఒకేషనల్ విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ సురేష్ బాబు,వైద్యాధికారి సాక్షి పేర్కొన్నారు.మంగళవారం హెల్త్ కేర్ ఇండస్ట్రియల్ సందర్శన కార్యక్రమంలో భాగంగా విడపనకల్లు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెల్త్ కేర్ వొకేషనల్ విద్యా కోర్సులో భాగంగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు హెల్త్ కేర్ వొకేషనల్ విద్యను అవగాహన కల్పించేందుకు కోసం సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులు తమ వొకేషనల్ విభాగాల వారీగా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవడానికి, ఆసుపత్రి పనితీరును ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడానికి ఈ సందర్శన తోడ్పడుతుందన్నారు.ఆసుపత్రికి వెళ్లిన విద్యార్థులకు అక్కడ ఉన్న డాక్టర్లు, సిబ్బంది వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెడ్ నర్స్ వి. సరళ, నర్స్ తులసి లు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్శన కార్యక్రమంలో వొకేషనల్ విద్యా ఉపాధ్యాయురాలు ఎస్. మార్తమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా గణపతి ప్రతిష్టాపన మహోత్సవానికి కదిరి ఎమ్మెల్యేకు కందికుంట వెంకటప్రసాద్ గారికి ఆహ్వానం



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:22:**పందులకుంట గ్రామంలో నిర్వహించనున్న శ్రీ మహా గణపతి ప్రతిష్టాపన,శ్రీ అభయాంజనేయ స్వామి,శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ని పందులకుంట గ్రామస్తులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టనున్న ఆలయ నిర్మాణం,అభివృద్ధి కార్యక్రమాలకు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సతీమణి శ్రీమతి కందికుంట యశోద దేవి చేతుల మీదుగా మాజీ ఎంపీపీ చక్రవర్ధన్ రెడ్డి సమక్షంలో పందులకుంట గ్రామస్తులకు రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు.గ్రామంలోని ఆధ్యాత్మిక,అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

## చీఎ-44 రహదారిని 4 లేన్ల నుండి 6 లేన్లుగా విస్తరించేందుకు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలి

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్,..**



**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 22 :** చీఎ-44 రహదారిని 4 లేన్ల నుండి 6 లేన్లుగా విస్తరించేందుకు సంబంధించిన వివరణాత్మక (డీటైల్డ్) ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో చీఎ-44 రహదారిని 4 లేన్ల నుండి 6 లేన్లుగా విస్తరణకు సంబంధించి నేషనల్ హైవే, ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్, ఏపీఎస్పీడిసిఎల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, తదితర శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చీఎ-44 రహదారిని 4 లేన్ల నుండి 6 లేన్లుగా విస్తరించేందుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉండగా, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే, ప్రాజెక్ట్ డైరెక్టర్ తరుణ్ కుమార్, ఎన్.హెచ్.ఏ.ఐ సైట్ ఇంజనీర్ సాయి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జట్టుకు ఎంపికైన కిరణ్ కుమార్‌ను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 22** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం జిల్లా నుండి క్రికెట్ లో అండర్ 19 స్టేట్ టీంకు ఎంపికైన తలారి కిరణ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి క్రికెట్ లో అండర్ 19 స్టేట్ టీంకు ఎంపిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అని అన్నారు. కిరణ్ కుమార్ అమ్మ శ్రీమతి.లక్ష్మి ప్రసన్న వయోజన విద్యా శాఖలో అవుట్ సోర్సింగ్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తమ పేదరికం వల్ల కిరణ్ కుమార్ భవిషత్తుకి ఆటంకము కలగకుండా భవిషత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవడానికి తమ కుటుంబ సభ్యులకు వయోజన విద్యా శాఖ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు ఎస్.వెంకటేశ్వర్లు తెలియజేసారు. ఇందులో భాగంగా కిరణ్ కుమార్ ను అభినందిస్తూ, ఇందుకు ప్రోత్సహకంగా తమ వంతు సహాయంగా ఉపసంచాలకులు మరియు సిబ్బంది అందజేసిన 1,39,000/- రూపాయల చెక్కు ను జ్౭ిల్ల కలెక్టర్ గారి చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ సందర్భంగా వయోజన విద్యా శాఖ సిబ్బంది దాతృతంను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ సహాయ సంచాలకులు బీవీ.భాస్కర్ రెడ్డి మరియు సిబ్బంది జనార్ధన్ గౌడ్, సూర్యనారాయణ, శ్రీధర్, పరమేశరప్ప, రవి, సుధాకర్, రమణ, గణేష్, ప్రభాకర్, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యం





**అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోండి**

**మచ్చా రామలింగారెడ్డి -చైర్మన్, క్రికెట్ అభివృద్ధి కమిటీ**

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 22** జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఎందరో ఉన్నారనిఅనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించి వారిని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారు

గ్రామీణ ప్రాంతాల్లోని ఉద్భవిస్తున్న క్రికెట్ ప్రతిభను గుర్తించి, వారిని తీర్చిదిద్ది, వారికి అండగా నిలిచేందుకు 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' (=ఋ) చేపట్టిన 'రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్' కార్యక్రమం, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడం మరియు క్రమం తప్పకుండా క్రికెట్ సాధన చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందని =ఋ క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చ రామలింగ రెడ్డి తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో ఆత్మకూరు =ఋూరాజ కృష్ణయ్య, సెలెక్టర్లు డి. ప్రదీప్, ఎస్.జె. షకీర్, ఎస్. ప్రవీణ్ కుమార్ రెడ్డి, =ఋ కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియు కోచ్ జి. హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, మొత్తం 40 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారని మచ్చ రామలింగ రెడ్డి తెలిపారు. అనంతపురంలో శిక్షణా శిబిరాలు మరియు మ్యాచ్‌లను నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రతిభను గుర్తించి వారి



నైపుణ్యాలను మెరుగుపరచడానికి =ఋ కట్టుబడి ఉందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి సూచించారు. ఆత్మకూరులో సహజసిద్ధమైన క్రీడా ప్రతిభ పుష్కలంగా ఉందని, అథ్లెటిక్స్ ద్వారా చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఆత్మకూరు =ఋ ూరాజ కృష్ణయ్య పేర్కొన్నారు; అలాగే అనంతపురంలో క్రీడల అభివృద్ధికి =ఋ సమర్థవంతంగా కృషి చేస్తోందని ఆయన అన్నారు. క్రీడల పట్ల తనకు వ్యక్తిగత ఆసక్తి ఉందని మోంచో ఫెర్రర్ పేర్కొంటూ, అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల్లో జరుగుతున్న అద్భుతమైన కృషిని ప్రశంసించారు; గ్రామీణ ప్రాంతాల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ 'టాలెంట్ హంట్' ఎంతో ప్రయోజనకరమైన కార్యక్రమమని ఆయన అభిప్రాయపడ్డారు. శుభాకాంక్షలు.

# రూ.253 కోట్లతో రాయదుర్గం అభివృద్ధి.

**ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ నిధులు సమీకరించి అభివృద్ధి పనులు చేపట్టాం: ఎమ్మెల్యే కాలవ.**





**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ సెప్టెంబర్ 22** ఎక్కడ అవకాశం ఉంటే అక్కడి నుంచి నిధులు సమీకరించి రూ.253 కోట్లతో రాయదుర్గం పట్టణ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. గత రెండేళ్లలో ఎన్నడూ లేనంతగా పట్టణంలో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. అభివృద్ధిని చూసి ప్రజలు తమను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం కింద రూ.30 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... గత ఎన్నికల్లో రాయదుర్గం పట్టణ ప్రజలు తనను 16 వేలకుపైగా మెజారిటీతో గెలిపించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తనపై ఇంతటి ఆదరణ చూపిన ప్రజలకు పట్టణ అభివృద్ధి కోసం తాను ఎంత చేసినా తక్కువేనని అన్నారు. తనకు సాధ్యమైనంత మేరకు, అవకాశం ఉన్న ప్రతి చోట నిధులు సమీకరించి గత రెండేళ్లలో పట్టణ అభివృద్ధికి కీలకమైన పనులు చేపట్టామని వివరించారు. దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న రాయదుర్గం పట్టణాన్ని రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు సమానంగా అభివృద్ధి చేస్తూ కొత్త పుంతలు తొక్కిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్ల కాలంలోనే రూ.253 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా రూ.30 కోట్ల పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత రెండేళ్లలో జరిగినంత అభివృద్ధి రాయదుర్గం పట్టణంలో మునుపెన్నడూ జరగలేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారాయణ ముందుచూపుతో రాయదుర్గం పట్టణంలో మునుపెన్నడూ చూడని అభివృద్ధిని సాధించగలుగుతున్నామని తెలిపారు. రాయదుర్గం పట్టణంలో రూ.78 కోట్ల వ్యయంతో అమృత్-2 పథకం కింద తాగునీటి పథకం విస్తరణ పనులు చేపట్టామని చెప్పారు. అలాగే హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా రూ.30 కోట్లతోపాటు మరో రూ.30 కోట్లను సమీకరించి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని వివరించారు. వీటితో పాటు వివిధ పథకాల కింద నిధులు సమీకరించి రాయదుర్గం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్వచ్ఛ భారత్ నిధులను తీసుకొచ్చి దశాబ్దాలుగా పేరుకుపోయిన సుమారు లక్ష టన్నుల చెత్తను శుద్ధి చేస్తున్నామని తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాల్లో రూ.2.50కోట్ల వ్యయంతో నగరవనాన్ని అభివృద్ధి చేశామని, రాబోయే ఐదేళ్లలో మరో రూ.25 కోట్లు ఖర్చు చేసి మరింత మెరుగైన సౌకర్యాలతో తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. ఆగిపోయిన రైల్వే వంతెన నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరు చేయించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన టిడ్కో బహుళ అంతస్తుల ఇళ్ల నిర్మాణ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఐదేళ్లపాటు ఈ పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రూ.27 కోట్లతో పనులు పునః ప్రారంభించామని చెప్పారు. అలాగే రూ.3 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించామని, వీటితోపాటు రోడ్లు, మురుగుకాలువల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. మరో 20 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు వేస్తున్నామని వివరించారు. ప్రజలు సాయంత్రం వేళల్లో తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపేందుకు వీలుగా పట్టణంలోని పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ నిధులు సమీకరించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చ . రాయదుర్గం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు తమను ఆశీర్వదించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదమే తమను మరింత బలోపేతం చేస్తుందని, తద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లభిస్తుందన్నారు. ప్రజల ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని, మరిన్ని గొప్ప పనులు చేయడానికి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంబోజి రావ్, వసుంధర దేవి, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజారి శివ, చేనేత మాజీ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, బంగి శంకర్, పైతోట రామంజి, మోపూరి అశోక్, సుమలత, ఉమ, ఎల్లప్ప, రావుత్ రాజశేజర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి వాటర్ వర్కర్స్‌కు విద్యా,వైజ్ఞానిక శిక్షణా తరగతులు

**అంకుశం న్యూస్,పుట్టపర్తి, సెప్టెంబర్:22:** సత్యసాయి వాటర్ వర్కర్స్ ఆధ్వర్యంలో కార్మికులకు విద్యా,వైజ్ఞానిక శిక్షణా తరగతులను పుట్టపర్తి కార్మిక కర్షక భవన్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మధుసూదన్ అధ్యక్షత వహించారు.శిక్షణా తరగతుల ప్రారంభానికి ముందు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఓబులు జెండాను ఆవిష్కరించి,ప్రారంభ ఉపన్యాసం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్‌లను తీసుకువచ్చాయని విమర్శించారు.కార్మికులు తమ హక్కులు,చట్టాలు,ప్రభుత్వ విధానాలపై శాస్త్రీయ అవగాహన కలిగి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరంశాస్త్రీయ అవగాహన అనే అంశంపై సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు కార్మికులకు వివరించారు.సమాజంలో జరుగుతున్న మార్పులను శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవడం,మూఢనమ్మకాలకు దూరంగా ఉండడం,కార్మికుల్లో అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.లేబర్ కోడ్‌లు కార్మికులకు నష్టం అనే అంశంపై సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్.నరసింహులు ప్రసంగించారు.లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులు,ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు,కార్మిక చట్టాలపై కలిగే ప్రభావాలను వివరించారు.కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని




పిలుపునిచ్చారు.ఈ శిక్షణా తరగతుల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి,పైపల్లి గంగాధర్,వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు,మధు,నరేష్,ప్రభు,వెంకటేశ్,రాజారెడ్డి,కార్మికులు హరి శ్రీనివాసులు,సుధాకర, రవి,శివ ప్రసాద్ తదితరులు,పాల్గొని వివిధ అంశాలపై అవగాహన పొందారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## నారా లోకేష్‌కు పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం





**అంకుశం న్యూస్ పుట్టపర్తి, సెప్టెంబర్ 22:** రాష్ట్ర యువ నేత రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి విమానాశ్రయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం 8.45 గంటలకు పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి సవితమ్మ ,హిందూపురం ఎంపీ పార్థసారథి ,ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, దగ్గుపాటి వెంకటప్రసాద్ బండారు శ్రావణి ,ఎంపీ, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ,టీడీపీ ప్రజాప్రతినిధులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు విమానాశ్రయానికి తరలివచ్చారు. దీంతో సత్యసాయి పుట్టపర్తి విమానాశ్రయ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. నారా లోకేష్ రాక సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**- : ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**





**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 22 :** ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని, ఏ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి శ్రీనివాసరావు, ఆమ్ ఆద్మీ ప్రతినిధి మసూద్ వలి, కాంగ్రెస్ ప్రతినిధి ఇమామ్, సిపిఐ(ఎం) ప్రతినిధి రామాంజనేయులు, బిజెపి శ్యామ్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గానికి చెందిన చెరుకు తోట పవన్ కుమార్‌కి మేయర్ పీఠం వచ్చే అవకాశం....



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 22** అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని ఎస్సీ వర్గానికి చెందిన, నగర సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సామాజిక నాయకుడు చెరుకుతోట పవన్ కుమార్ కి కేటాయించాలని అనంత పురం నాయకులు, ప్రజాసంఘాలు స్థానిక ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అనంతపురం నగర ప్రగతికి చెరుకు తోట పవన్ కుమార్ అందిస్తున్న సేవలు అపారమైనవి. ఎస్సీ సామాజిక వర్గానికి మేయర్ పీఠంలో తగిన భాగస్వామ్యం ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయం చేకూరడమే కాకుండా, నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని మేమంతా దృఢంగా విశ్వసిస్తున్నాము. ఈ సందర్భంగా అనంతపురం నగరంలోని ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మేధావులు, యూత్ లీడర్స్,ప్రజలందరూ ఐకమత్యంగా ముందుకు వచ్చి, చెరుకు తోట పవన్ కుమార్ కి పూర్తి మద్దతు ప్రకటించి, వారికి ఈ గొప్ప అవకాశం దక్కేలా సహకరించాలని సవినయంగా కోరుతున్నాము. మనం అందరం కలసికట్టుగా పోరాడి, మన అనంతపురం అభివృద్ధికి, సామాజిక సమానత్వానికి బాటలు వేద్దాం.అని అనంతపురం నగర ప్రజలు, నాయకులు , ఐక్య పోరాట సమితి, ప్రజా నాయకులు, చెరుకు తోట పవన్ కుమార్ కి మద్దతు పలికారు.

## విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి నారా లోకేష్



**అంకుశం న్యూస్,రాప్తాడు,సెప్టెంబర్:22:** రాప్తాడు మండల కేంద్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు,పరిటాల రవీంద్ర విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు.ఈ ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి,హిందూపురం ఎంపీ బికే పార్థసారథి,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ,సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి,కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు,టిడిపి ఎమ్మెల్యేలు, ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,నాయకులు కార్యకర్తలు,భారీ ఎత్తున పాల్గొన్నారు.